RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పై కేసు నమోదు

2లో



హోలీ పండుగకు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

2లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :187 | సోమవారం 25 మార్చి 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# కూటమి కుదురుకునేనా?

## తెలంగాణలో 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య అంతుచిక్కని అంతరం

## అసెంబ్లీ ఎన్నికల నుంచే కొనసాగుతున్న గందరగోళం



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా 'ఇండియాకూటమి' మధ్య పొత్తు చర్చలు జరుగుతున్నా, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్, వామపక్షాల మధ్య ఇంకా అంతరం కొనసాగుతోంది. కూటమిలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ కీలకంగా ఉన్నా, రాష్ట్రంలో మాత్రం ఆ పార్టీల మధ్య సఖ్యత కనిపించడం లేదు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడినా..పొత్తులపై ఇప్పటికీ ఆ పార్టీల మధ్య అవగాహన కుదరలేదు. ఒకవైపు బీజేపీ ప్రమాదం ముంచుకొస్తుందని కాంగ్రెస్, వామపక్షాలు చెబుతున్నా, ఐక్యత మాత్రం ప్రదర్శించలేకపోతున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి కూడా గణనీయమైన ఎంపీ స్థానాలు వస్తాయనే అంచనాలున్న నేపథ్యంలో ఎంతోకొంత ప్రభావం చూపగలిగే వామపక్షాలను కాంగ్రెస్ పార్టీ పరిగణనలోకి తీసుకోవడం లేదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచీ కాంగ్రెస్ వైఖరి ఇలాగే ఉందని లెఫ్ట్ నేతలు వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల వరకు నానబెట్టి చివరకు సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. కాంగ్రెస్ సీపీఎం రెండూ రాజీకి రాలేకపోయాయి.

ఎన్నికల వేళ మాటల యుద్ధంకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించింది. అభ్యర్థులను ప్రకటించుకుంటూపోతోంది. ఈ నేపథ్యంలో తమతో చర్చలు జరపకపోవడంపై వామపక్షాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాదు వివిధ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నాలు చేస్తున్నా, సమయం ఇవ్వడం లేదని వామపక్ష నేతలు మండిపడుతున్నారు. ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేరళ వెళ్లి అక్కడి సీపీఎం సీఎం పినరయి విజయన్‌ను విమర్శించడాన్ని కూడా కామ్రేడ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బహిరంగంగానే విమర్శించారు. మరోవైపు సీపీఐ నేతలు కూడా కాంగ్రెస్ వైఖరిని తూర్పారబడుతున్నారు. పార్టీలు మారిన వారికి పెద్దపీట వేస్తూ, తమకు ఒక ఎంపీ సీటు ఇవ్వడానికి వెనుకాడుతున్నారని సీపీఐ విమర్శిస్తోంది. తమిళనాడు రాష్ట్రాన్ని చూసైనా నేర్చుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్‌కు సూచించారు.

అభ్యర్థిని ప్రకటించిన సీపీఎం పొత్తులపై స్పష్టత రాకపోవడంతో సీపీఎం ఇటీవల భువనగిరి లోక్‌సభ సెగ్మెంట్‌కు జహంగీర్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర చోట్ల ఎవరికి మద్దతు ఇవ్వాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల్లో కలిసి పనిచేసే విషయంలో బీఆర్ఎస్ నుంచి తమకు ప్రతిపాదన వస్తే ఏం చేయాలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య చెప్పడం గమనార్హం. ఇక సీపీఐ కూడా కాంగ్రెస్ తీరుపై గరంగరంగా ఉంది. గత ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని ఒక స్థానంలో గెలవడంతో దూకుడుగా వెళ్లడానికి సీపీఐ కాస్తంతా వెనుకాముందు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

### నాలుగైదు రోజుల్లో చర్చలుంటాయా?

కాంగ్రెస్ పార్టీ నాలుగైదు రోజుల్లో తమతో చర్చలు జరుపుతుందని అంటున్నారని వామపక్ష నేత ఒకరు పేర్కొన్నారు. ఏదిఏమైనా ఈ చర్చల్లో చెరో సీటు అడగాలని ఆ పార్టీలు భావిస్తున్నాయి. ఒకవేళ ఎంపీ సీట్లు ఇవ్వకుండా మద్దతు కాంగ్రెస్ కోరితే కనీసం చెరో ఎమ్మెల్సీ అడిగే ఆలోచనలో

వామపక్షాలు ఉన్నట్టు సమాచారం. మరోవైపు చెరో ఎంపీ స్థానంలో తమ అభ్యర్థిని స్నేహపూర్వకపోటీ పెట్టడం ద్వారా బరిలో నిలపాలని కూడా లెఫ్ట్ వర్గాలు భావిస్తున్నట్టు తెలిసింది.

## జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులు



రాష్ట్ర ప్రజలకు వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు.

2లో

## మే 26న ఐపీఎల్ ఫైనల్.. వేదిక ఎక్కడంటే?

**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తొలి 21 మ్యాచ్‌లకు షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ**

**తాజాగా మిగతా మ్యాచ్‌ల షెడ్యూల్ సిద్ధం**



**ఫైనల్ పోరు చెన్నైలోనే!**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తొలి 21 మ్యాచ్‌లకు మాత్రమే షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ తాజాగా మిగతా మ్యాచ్‌ల షెడ్యూల్‌ను కూడా రెడీ చేసినట్టు తెలిసింది. ఇందులో భాగంగా ఫైనల్ వేదికను కూడా ఖరారు చేసినట్టు సమాచారం. మే 26న ఫైనల్ జరగనుండగా, దానిని చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించినట్టు సీనియర్ అధికారి ద్వారా తెలిసింది. గత సీజన్‌లో ఫైనల్‌కు వేదిక అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో ఈసారి ఓ క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్ నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన తాజా షెడ్యూల్‌ను త్వరలోనే బీసీసీఐ ప్రకటించనుంది. రెండు రోజుల క్రితం అట్టహాసంగా ప్రారంభమైన ఐపీఎల్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. మ్యాచ్‌లు రంజుగా సాగుతూ అభిమానులకు కావాల్సినంత వినోదాన్ని పంచుతున్నాయి.

## ఆస్తి వివాదంపై తీర్పులో మహాభారతాన్ని ప్రస్తావించిన జడ్జి

మొదటి రిజిస్ట్రేషన్ రద్దు కాకుండా తర్వాత చేసిన రిజిస్ట్రేషన్లు చెల్లవంటూ తీర్పు

భారతంలో ఇతరులకు ఇచ్చేసిన వాటిని పాండవులకు ఎలా ఇవ్వగలనన్న దుర్యోధనుడు

తీర్పు చదువుతూ ఈ విషయాన్ని ప్రస్తావించిన జస్టిస్ నగేష్ భీమపాక



2లో

## రంగంలోకి కేసీఆర్..

### ఉగాది తర్వాత రోడ్‌షోలతో జనంలోకి



లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్న కేసీఆర్ రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లకు ప్రణాళిక

హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీకాంత్!

2లో

## పవన్ కల్యాణ్ ను కలిసిన పిఠాపురం టీడీపీ ఇన్చార్జి వర్మ



**మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చిన వర్మ**

**పవన్ కల్యాణ్ తో మర్యాదపూర్వక భేటీ**

**భేటీలో పాల్గొన్న టీడీపీ నేత సుజయ కృష్ణ రంగారావు**

**మంగళగిరి** :జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోయిన పవన్ ఈసారి ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. కాగా, ఇవాళ పవన్ ను పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పవన్, వర్మ భేటీ జరిగింది. ఈ మర్యాదపూర్వక సమావేశంలో టీడీపీ నేత సుజయ కృష్ణ రంగారావు కూడా పాల్గొన్నారు. వాస్తవానికి, పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ఎస్వీఎస్ఎన్ వర్మ భావించారు. కానీ, పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవర్గం జనసేనకు కేటాయించారు. ఇక్కడ్నించి బరిలో దిగుతున్నట్టు పవన్ ప్రకటించగా, వర్మ తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు నచ్చచెప్పడంతో వర్మ శాంతించారు. ఈ నేపథ్యంలో, పవన్ తో నేడు వర్మ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పలు యూట్యూబ్ చానళ్లకు కేటీఆర్ ఘాటు వార్నింగ్



హైదరాబాద్:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొన్ని యూట్యూబ్ చానళ్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కొన్ని యూట్యూబ్ చానళ్లు ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. గుడ్డిగా వ్యతిరేకించడం వలనో, లేక, అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడో ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్ లను ప్రచారం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఇది వ్యక్తిగతంగా నాతో పాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతోందని భావిస్తున్నాం అని తెలిపారు. కేవలం ప్రజలను అయోమయానికి గురిచేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగానే భావిస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలోనూ ఇలాగే అసత్యప్రచారాలు, అవాస్తవాలను ప్రచారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపై కూడా న్యాయ పరమైన చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ చానళ్లు చేస్తున్న ఈ దుర్మార్గమైన, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని తెలిపారు. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన థంబ్ నెయిల్స్ తో వార్తల పేరిట దుష్ప్రచారం చేస్తున్న యూట్యూబ్ చానళ్లపై పరువు నష్టం కేసులతో పాటు క్రిమినల్ చర్యలు కూడా

తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. దీంతో పాటు, ఆయా యూట్యూబ్‌చానళ్లనునిషేధించాలని యూట్యూబ్ కు అధికారికంగా ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికైనా

తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ చానళ్లు చట్టప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

**యూట్యూబ్ చానళ్లపై కేటీఆర్ గరం గరం**

**ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని ఆగ్రహం**

**పరువు నష్టం కేసులు వేస్తామని, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**యూట్యూబ్ చానళ్లు తమ తీరు మార్చుకోవాలని హితవు**

# బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పై కేసు నమోదు

**సంతోష్ కుమార్ పై భూ కబ్జా ఆరోపణలు**

**బంజారాహిల్స్ రోడ్ నెం.14లో స్థలంపై కన్నేశారని ఫిర్యాదు**

**తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నించారని ఆరోపణ**

**పలు సెక్షన్లతో కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు**

హైదరాబాద్,బీబీఆర్ఎస్ మాజీ ఎంపీ, గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త జోగినపల్లి సంతోష్ కుమార్ చిక్కుల్లోపడ్డారు. హైదరాబాద్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 14లో సంతోష్ కుమార్ కబ్జాకు పాల్పడుతున్నాడన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. సంతోష్ కుమార్ పై నవయుగ కంపెనీ ప్రతినిధి చింతా మాధవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నవయుగ సంస్థ బంజారాహిల్స్ రోడ్ నెం.14లోని సర్వే నెం.129/54లో 1,350 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసింది. అయితే, నకిలీ పత్రాలు సృష్టించి ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ జోగినపల్లి సంతోష్ కుమార్, లింగారెడ్డి శ్రీధర్ లపై నవయుగ సంస్థ పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు నేపథ్యంలో, సంతోష్ కుమార్, శ్రీధర్ లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది.

# హోలీ పండుగకు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, :ఇతర జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించిన సర్కారు
మార్చి 29న గుడ్ ఫ్రైడే సందర్భంగా సాధారణ సెలవు
రంగుల పండుగ హోలీ అంటే చెప్పేదేముంది... అన్ని వర్గాల వారికి ఇష్టమైన పండుగ హోలీ. హోలీ సందర్భంగా రేపు (మార్చి 25) తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, ఇతర తెలంగాణ జిల్లాల్లోని పాఠశాలలకు హోలీ రోజున సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక మార్చి 29న క్రైస్తవుల ముఖ్య పండుగల్లో ఒకటైన గుడ్ ఫ్రైడే సందర్భంగా తెలంగాణ సర్కారు సాధారణ సెలవు ప్రకటించింది. మార్చి 31న ఈస్టర్ పండుగ నిర్వహించనుండడం తెలిసిందే.

# ఆస్తి వివాదంపై తీర్పులో మహాభారతాన్ని ప్రస్తావించిన జడ్జి

హైదరాబాద్,ఒకసారి ఒక ఆస్తి రిజిస్ట్రేషన్ అయ్యాక ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేశాకే అమ్మకం, కొనుగోలు జరపాలని తెలంగాణ హైకోర్టు వెల్లడించింది. మొదటి రిజిస్ట్రేషన్ రద్దు కాకుండా కొనుగోలు చేసిన వారికి ఆ ఆస్తిపై ఎలాంటి హక్కులు సంక్రమించబోవని తేల్చిచెప్పింది. ఈమేరకు జస్టిస్ నగేష్ భీమపాక శనివారం తీర్పు వెలువరించారు. ఓ ఆస్తి వివాదంలో ఈమేరకు తీర్పు వెలువరిస్తూ.. మహాభారతంలో దుర్యోధనుడి మాటలను ప్రస్తావించారు. 'పాండవులకు అయిదు ఊళ్లు ఇవ్వాలన్న శ్రీకృష్ణుడి సూచనపై స్పందిస్తూ.. వాటిని ఇప్పటికే సామంత రాజులకు ఇచ్చేశానని, నాకు చెందనివి, ఇతరులకు ఇచ్చేసిన వాటిని పాండవులకు ఎలా ఇవ్వగలనంటూ దుర్యోధనుడు ప్రశ్నిస్తాడు'.. మహాభారతంలోని ఈ వ్యాఖ్యలను కోర్టులో జస్టిస్ చదివి వినిపించారు. ఇదే విధంగా ఒకసారి రిజిస్ట్రేషన్ అయ్యాక దానిని రద్దు చేయకుండా ఆ ఆస్తిని మరోసారి రిజిస్ట్రేషన్ చేయడం కుదరదని చెప్పారు. ఇదీ కేసు..రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లిలో 460 ఎకరాల్లో శంకర్‌హిల్స్ లేఅవుట్ ఉంది. అందులోని 500 చదరపు గజాలను 1983లో గోపు నాగమణి తండ్రి కొనుగోలు చేశారు. పంచాయతీ అనుమతితో వేసిన లేఅవుట్‌లో 1986 దాకా 3,328 ప్లాట్‌ల రిజిస్ట్రేషన్ జరిగింది. వారంతా కలిసి 1989లో శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. గతేడాది ఆ ప్లాట్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం నాగమణి దరఖాస్తు చేసుకోగా.. అధికారులు తిరస్కరించారు. ఈ స్థలం జీవో 111లో ఉందని, అంతేకాకుండా అందులోని కొంత స్థలంపై తమకు హక్కులు ఉన్నాయంటూ జైహింద్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేమని చెప్పారు. దీంతో విద్యుత్ శాఖపై గోపు నాగమణి కోర్టును ఆశ్రయించగా.. జైహింద్‌రెడ్డి తదితరులు ఇంప్లీడ్ పిటిషన్ వేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాత జస్టిస్ నగేష్ భీమపాక అధికారుల తీరును తప్పుబడుతూ వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు.

**తీర్పులో జస్టిస్ ఏమన్నారంటే..**

'నాగమణి తండ్రితో పాటు 3 వేలమందికి పైగా అక్కడ భూమిని కొనుగోలు చేశారు. 15 మంది నుంచి ఈ భూమిని కొన్నారు. అదే భూమిలో 33 ఎకరాలను ఆ పదిహేను మందిలో 13 మంది తనకు అమ్మారంటూ జైహింద్ రెడ్డి చెబుతున్నారు. 1997 లో ఈ కొనుగోలు జరిగిందంటున్నారు. అయితే, 1983 నుంచి 1986 వరకు భూమి అమ్మకం జరిగింది. రిజిస్ట్రేషన్ కూడా పూర్తయిన భూమిని 1997లో జైహింద్ రెడ్డి కొనుగోలు చేశారు. మొదటి రిజిస్ట్రేషన్ రద్దు కాకుండా రెండోసారి జరిగిన ఈ రిజిస్ట్రేషన్ చెల్లదు. అందువల్ల జైహింద్ రెడ్డి తదితరులను ప్రతివాదులుగా అంగీకరించలేం. పేద, మధ్య తరగతి వాళ్లు చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో కొనుక్కున్న భూములపై బలవంతులైన వాళ్లు కన్నేసి.. కుట్ర చేస్తామంటే కుదరదు' అని జస్టిస్ నగేష్ భీమపాక తీర్పు వెలువరించారు. జైహింద్‌రెడ్డి తదితరుల పిటషన్ ను కొట్టివేస్తూ ఒక్కొక్కరూ రూ.1,000 చొప్పున హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి చెల్లించాలని ఆదేశించారు.

# తమిళిసై వర్సెస్ తమిళచ్చి.. చెన్నై సౌత్ లో ఆసక్తికర ఫైట్

గవర్నర్ పదవికి రాజీనామా చేసి మళ్లీ బీజేపీలో చేరిన తమిళిసై సౌందరరాజన్ ను పార్టీ చెన్నై సౌత్ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపుతోంది. ఇక్కడ సిట్టింగ్ ఎంపీ, డీఎంకే నేత తమిళచ్చి తంగపాండియన్ కే ఆ పార్టీ మరోసారి టికెట్ ఇచ్చింది. గత ఎన్నికల్లో చెన్నై సౌత్ నుంచి తమిళచ్చి ఏకంగా 1.40 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో తమిళిసై, తమిళచ్చిల మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. మరోవైపు, అన్నాడీఎంకే పార్టీ నుంచి డాక్టర్ జయవర్ధన్ పోటీ చేస్తున్నారు. 2014లో చెన్నై సౌత్ నుంచి గెలిచిన జయవర్ధన్.. 2019 లో ఓటమి పాలయ్యారు. తాజాగా మూడోసారి ఇక్కడి నుంచి మరోసారి బరిలో నిలిచారు.తమిళచ్చి తంగపాండియన్ తమిళనాడు అధికార పార్టీ సీనియర్ నేత, మంత్రి తంగం తెన్నరసు సోదరి. చెన్నైలోని క్వీన్ మేరీస్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేసిన తమిళచ్చి మంచి రచయిత్రి కూడా. పారిస్ ప్యారిస్ చిత్రానికి ఆమె డైలాగులు రాశారు. సోదరుడి సహకారంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి, చెన్నై సౌత్ నుంచి భారీ మెజారిటీతో లోక్ సభలో అడుగు పెట్టారు. చెన్నై సౌత్ నుంచి మళ్లీ బరిలోకి దిగుతున్న తమిళచ్చి తంగపాండియన్ కు పలు సానుకూలతలు ఉన్నాయి. అధికార పార్టీ కావడంతో పాటు ఇండియా కూటమి సహకారంతో ఈజీగా విజయం అందుకుంటానని తమిళచ్చి దీమాగా ఉన్నారు.

# రంగంలోకి కేసీఆర్..

## ఉగాది తర్వాత రోడ్‌షోలతో జనంలోకి

**లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్న కేసీఆర్**

**రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లకు ప్రణాళిక**

**హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీకాంత్!**

**హైదరాబాద్ :**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని భావిస్తున్నారు. హైదరాబాద్ మినహా అభ్యర్థుల ఎంపికను పూర్తిచేసిన బీఆర్ఎస్ అధినేత ఉగాది తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు బహిరంగ సభలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ ఈసారి మాత్రం రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనాలని నిర్ణయించినట్టు తెలిసింది. మొత్తం 17 నియోజకవర్గాలను చుట్టేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇందుకోసం తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలోకి వెళ్లడం ద్వారా ప్రజలకు దగ్గర కావడంతోపాటు క్యాడర్‌లోనూ ఆత్మస్థైర్యం నింపేందుకే కేసీఆర్ రోడ్‌షో నిర్ణయం తీసుకున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. 17 లోక్‌సభ స్థానాలకు గాను 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగులో పెట్టారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ హైదరాబాద్ అభ్యర్థిగా దాదాపు ఖరారైనప్పటికీ అధికారికంగా ప్రకటించాల్సి ఉందని సమాచారం.

# శంకర్‌పల్లి మరకత శివలింగ ఆలయ ప్రాముఖ్యత

**శంకర్‌పల్లి: మార్చి 24: (మన సాక్షి):**



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం ఉంది. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు పోతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. భక్తులను అనుగ్రహించడానికి పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిశాడు. ఈ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లి ప్రత్యేకమైంది. ఇక్కడ వైద్యనాథేశ్వరుడిగా కొలువుదీరి ఆయురారోగ్యాలను అనుగ్రహిస్తున్నాడు శివుడు. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రం కలిగిన మరకత శివలింగం చందిప్ప గ్రామంలో ఉంది. చందిప్ప మరకత సోమప్ప విశేషాలెన్నో.

**ఆలయ ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి మాటల్లో :**

శివలింగం, పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం ఇలా వివిధ రూపాల్లో దర్శనమిస్తుంది. అందులోనూ మరకత లింగం ముదురు ఆకుపచ్చ



రంగులో మెరిసిపోతూ ఉంటుంది. అరుదైన ఆ మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉందీ క్షేత్రం. క్రీస్తు శకం 1076–1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించాడని శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1101 సంవత్సరం కార్తిక శుద్ధ పంచమి గురువారం నాడు ప్రతిష్ఠ ఉత్సవం జరిగిందని అదే శాసనంలో స్పష్టంగా లిఖించారు. దాదాపు 920 ఏండ్ల చరిత్ర ఉన్న ఈ పురాతన శివాలయం కాలపరీక్షకులోనై శిథిలమైపోయింది. పదిహేనేండ్ల కిందట కొందరు భక్తులు పూనుకొని పునరుద్ధరించారు. నూతన గర్భాలయాన్ని నిర్మించారు.

**ఆలయ చైర్మన్ సదానందం గౌడ్ మాటల్లో :**

**ఆరోగ్య పదాత**పర్లిలోని వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి చాలా పోలికలు ఉన్నాయని చెబుతారు పండితులు. చందిప్ప శివయ్యను పూజిస్తే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. అసలే శివుడు అభిషేక ప్రియుడు. ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ మరకత లింగాన్ని అర్చిస్తే సకల కోరికలూ నెరవేరుతాయని విశ్వాసం. పౌర్ణమినాడు లింగాభిషేకం చేసిన జలాలతో స్నానం చేసిన వారికి వైకుంఠప్రాప్తి తథ్యమని చెబుతారు. అంతేకాదు బ్రాహ్మీ ముహూర్తంలో.. అభిషేకిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందని స్థానిక ఐతిహ్యం.

**భైరవం.. క్షేత్రపాలం :**

ఈ ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన కాలభైరవుడు ఆవరణను వెయ్యి కండ్లతో రక్షిస్తూ ఉంటాడని చెబుతారు. ఆదివారం కాలభైరవుడిని పూజిస్తే సమస్త గ్రహదోషాలూ తొలగిపోతాయని స్థల పురాణం చెబుతోంది. అంతేకాదు శివుడి కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి ఇక్కడ నాగుపాము రూపంలో సంచరిస్తూ ఉంటాడని ప్రతీతి. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ ఆలయం కొన్నేండ్ల కిందటి వరకూ నిరాదరణకు గురైంది. పండుగలప్పుడు తప్ప భక్తులు వచ్చేవారు కాదు. 2007లో శివరాత్రి సందర్భంగా ఒక భక్తుడు ఆలయంలో అభిషేకం చేశాడు. అప్పుడు శివలింగంపై ప్రసరించిన సూర్యకిరణాలు పరావర్తనం చెందడంతో దానిని మరకత లింగంగా గుర్తించాడు. తర్వాత చందిప్ప చరిత్ర తెలుసుకొని భక్తుల సహకారంతో ఆలయాన్ని పునరుద్ధరించాడు. శ్రావణం, కార్తిక మాసాలలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి. శివరాత్రి పండుగను ఘనంగా నిర్వహిస్తారు. హైదరాబాద్ చుట్టుపక్కల వాసులు వారాంతంలో వెళ్లిరావడానికి అనువైన క్షేత్రమిది. మానసిక ఒత్తిళ్లతో కూడిన జీవితంలో ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన మనోబలాన్ని ప్రసాదిస్తుంది.

**దేవుడి మాన్యం:**

చందిప్ప ఆలయానికి విక్రమాదిత్యుడి కాలంలోనే వందలాది ఎకరాలు మాన్యాలుగా సమర్పించినట్టు ఇక్కడి శాసనం తెలియజేస్తున్నది. ఆలయ నిర్వహణ, విశేష పూజలు, శివరాత్రి వంటి ఉత్సవాల నిర్వహణకు దాదాపు 254 ఎకరాలు కేటాయించినట్లు అందులో ఉన్నది. ఆలయానికి పశ్చిమ దిశలో 153 ఎకరాలు, తూర్పు దిశలో 2.20 ఎకరాలు, వరి పంట, పూలతోట కోసమని 54 ఎకరాలు, ఆలయ అర్చకులకు, నిత్యాన్నదానం కోసం మరిన్ని ఎకరాలు.. ఇలా అపారమైన మాన్యాలు ఉన్నాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

**ఆలయానికి ఎలా వెళ్లాలి? :**

చందిప్ప క్షేత్రం హైదరాబాద్ నగరం నుండి 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మెహదీపట్నం, పటాన్ చెరు నుండి శంకర్‌పల్లి వరకు బస్సులో వెళ్లాలి. సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్ ల నుండి శంకర్‌పల్లి వరకు రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి చందిప్ప ఆలయానికి ఆటోలు ఉంటాయి.

# గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు



**వేములపల్లి, మార్చి 24, మన సాక్షి:**

రావులపెంట గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో నిత్య వసంతం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. హోలీ నేపథ్యంలో పల్లెల్లో వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటాపాటలతో, కోలాటాల చప్పుళ్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ కేరింతలతో సాగే హోలీ.. మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని అందిస్తుందని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

# పంటలెండుతున్నా పట్టింపేదీ?

విలేకరులతో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి, చిత్రంలో కంచర్ల కృష్ణారెడ్డి

**కాళేశ్వరంపై కుంగిన పిల్లర్ల పేరిట రాజకీయం**

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజం**



హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న కరువుతో రైతులు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నా, లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకులు రుణం ఇవ్వకున్నా ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పు తెచ్చి మరీ సాగు చేసిన రైతులు నష్టపోతున్నా.. ప్రభుత్వానికి సోయి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆదివారం పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ నేత మల్లికార్జున్ రెడ్డితో కలిసి జగదీశ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశమున్నా.. కుంగిన పిల్లర్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై వెంటనే సమీక్షించాలని, కర్నాటక నుంచి 10 టీఎంసీల నీరు తెచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోనూ కేఆర్ఎంబీ ఉన్నా రైతుల కోసం సాగు నీరు ఇచ్చామని జగదీశ్‌రెడ్డి గుర్తు చేశారు.నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుపైకి వెళ్లేందుకు లాగులు తడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు నీళ్ల మీద పరిజ్ఞానం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు వసూళ్లు, ముడుపుల చెల్లింపులు మొదలు పెట్టారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకరికొకరు బీ టీమ్‌లా పనిచేస్తున్నాయన్నారు. ఈడీ కేసుల పేరిట ఎన్నికల ముందు ప్రతిపక్షాల నోరు నొక్కడం బీజేపీ పనిగా పెట్టుకుందని.. కేజ్రీవాల్, కవిత అరెస్టులే నిదర్శనమని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తహత్య

**ప్రియుడు,కిరాయు హంతకులతో కలిసి హతమార్చిన భార్య**

**భార్యతో పాటు నలుగురు నిందితులు అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి**




**నల్గొండ,మార్చి 24, మన సాక్షి:-**

కట్టంగూరు గ్రామానికి చెందిన వనం ఈశ్వర్ ను ఈనెల 17న తిప్పర్తి మండలం అని శెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులో కాళ్లు చేతులు కట్టేసి చంపి వ్యవసాయ బావిలో పడేసిన సంఘటన పోలీసులు కేసును సేధించి ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి శివరామరెడ్డి వివరాలు వెల్లడించారు. 2015 సం.రంలో మృతడు అయిన వనం ఈశ్వర్ టేకుమట్ల గ్రామం సూర్యాపేట మండలంనకు చెందిన దాసరి ఎల్లయ్య కూతురు నేరస్థురాలు అయిన నవ్య తో కుల పెద్దల సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. వారికి ఒక పాప 4 సం.లు, ఒక బాబు 2 సం.రాలు, సంతానం కలిగినారు. గతంలో భార్యా భర్త ల మద్య తరుచూ గొడవలు జరిగేవి, ఇట్టి విషయంలో పెద్దమనుష్యులు పంచాయతీ కూడ చేసిన తరువాత కొన్ని రోజులు మంచిగానే ఉన్నారు. ఇదే క్రమంలో తన ఇంటి ప్రక్కన వైన్స్ షాపులో పని చేసేటువంటి ఏ-2: కానుగు సతీష్ తో నవ్యకు పరిచయం ఏర్పడి, అక్రమ సంబండానికి దారి తీసినది. ఈ విషయం కొద్ది రోజుల తరువాత నవ్య భర్త మృతుడు కు తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువగా జరుగుతుండేవి. నవ్య అక్రమ సంభందం మనసులో పెట్టుకుని ఈశ్వర్ నవ్య తరచుగా కొట్టడం,దానికి తోడు నవ్య-సతీష్ లు వారి అక్రమ సంబందాన్ని మానుకోలేకపోవడం,నవ్య, తన ప్రియుడు అయిన సతీష్ తో తమ మద్య అక్రమ సంబంధం కొనసాగాలంటే తన భర్తను ఎలాగైనా చంపమని ప్రియుడు సతీష్ తో చెప్పగా నువ్వు బాధపడకు ని భర్తని చంపి మన మద్య అడ్డు తోలిగించుకుందాం అని ఆమెతో చెప్పాడు. తన భర్త ను చంపడానికి ఎవరినైనా డబ్బులకు మాట్లాడుకో అని చెప్పినది. ప్రియుడి దూరపు బంధువు ఏ -3నక్క వీరాస్వామి అశోక్ లేలాండ్ గూడ్స్ బండిపై డ్రైవరు. అతనితో అప్పుడప్పుడు ఆమె ప్రియుడు బండిపై వెళ్ళేవాడు, అందాజ 15 రోజుల క్రితం తన అక్రమ సంబంధం గురించి చెప్పి ఎలాగైనా నవ్య భర్త అయిన ఈశ్వర్ ను చంపి వారి మద్య అడ్డు తొలగించుకోవాలి అనుకుంటున్నా విషయం చెప్పాడు. చంపడానికి నక్క వీర స్వామి ఒప్పుకుని, తనకు తెలిసిన వారితో కలిసి చంపుటకు రెండు లక్షల రూపాయలు ఒప్పందం చేసుకున్నాడు. భర్తను హత్య చేయడానికి తన రెండు తులాల బంగారపు తాడును సతీష్ కు ఇచ్చినది. డ్రైవర్ వీరస్వామికి తెలిసిన ఏ -4 ధనవత్ హనుమా నాయక్, ఏ -5 ధనావత్ సాయి లతో ఈశ్వర్ ను చంపే విషయం చెప్పి అందుకు తనకు సహాయం చేయమని చెప్పగా, వారు ఒప్పుకొనగ వారితో, ఈశ్వర్ ను చంపుటకు 40,000/-రూ,,లకు ఒప్పందం చేసుకున్నాడు.

**ఈశ్వర్ హత్య ఇలా**

మృతుని పరిచయం చేసుకోవడానికి ఈనెల 16 న ఉదయం 9 గంటల సమయంలో నక్క వీరస్వామి బస్ ఎక్కి కట్టంగూర్ వచ్చి కలిమెరా రోడ్డు సెంటర్ సతీష్ ను కలిసి,ఈశ్వర్ గురించి వేచి చూస్తుండగా, ఇంతలో ఈశ్వర్ తన భార్యా పిల్లలతో కలసి తన బండిపై టేకుమట్ల వెల్లుచుండగా వీరాస్వామి,కానుగు సతీష్ లు బండిపై వెనకాల వెళ్ళినారు, నకిరేకల్ దాటిన తరువాత ఈశ్వర్ బండి ఆగిపోవడంతో నవ్యను తన పిల్లలతో సహ ఆటో లో పంపినాడు. వెనకాల వస్తున్న నిందితులు దూరంగా దించి హత్య చేయ వాలసినది అతడినే అని చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయినాడు. వెంటనే నక్క వీర స్వామి, ఈశ్వర్ దగ్గరకు వెళ్ళి, అతని బండి బాగు చేయుటకు సహాయపడి పరిచయం పెంచుకుని, ఈశ్వర్ ను నకిరేకల్ లో వైన్స్ లో బీర్ తాపించి మాయమాటలు స్నేహం చేసుకొని ఈశ్వర్ ఫోన్ నంబర్ తీసుకున్నాడు, ఆ రోజూ రాత్రి ఈశ్వర్ తన ఇంటికి వెళ్ళి పడుకున్నాడు. తరువాత సతీష్,నక్క వీరస్వామి కలిసి కట్టంగూర్ లోనే పడుకుని కారులో ఈశ్వర్ ను ఎక్కడికైనా తీసుకోవెళ్ళి గొంతు పీసీకి లేదా తాడుతో మెడ చుట్టూ చుట్టి ఊపిరాడకుండా చేసి చంపి ఎక్కడైనా బావిలో పడవేద్దం అని పథకం వేసుకున్నారు. ఈనెల 17న సూర్య పేటకు వెళ్ళి టీఎస్ -05- ఈ ఎస్ - 4687 నంబర్ గల కారును కిరాయికి తీసుని కట్టంగూర్ వచ్చి, వీర స్వామి, మృతునికి ఫోన్ చేసి కారులో నల్గొండ వరకు వెళ్దాం రమ్మని పిలవడంతో ఉదయం అందాజ 11 గంటల సమయంలో మృతుడు కారులో ఎక్కించుకొని నకిరేకల్ మీదుగా నల్గొండకు వెళ్ళినాడు. ముందుగానే స్నేహితులు అయిన ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి అనువారిని బస్సులో నల్గొండ రమ్మని చెప్పి. వీరాస్వామి మృతుణ్ణి తీసుకొని కారులో నల్గొండ వచ్చి బస్ స్టాండ్ దగ్గర ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి కలిసి, వారిని కారులో ఎక్కించుకుని, మృతుణ్ణి, నల్లగొండ నుండి కట్టంగూర్ రోడ్డులో తీసుకోవెల్లుచు మార్గమద్యంలో అందాజ 1.30 గంటల సమయంలో దండెమ్ పల్లి గ్రామ శివారులో వచ్చేసరికి ముందు కూర్చున్న మృతుడి మెడకు వెనుక సీటులో కూర్చున్న ధనవత్ హనుమా నాయక్, ధనావత్ సాయి లు ముందుగానే తమతో పాటు తెచ్చుకున్న పూరికోసా తాడు వెనకాల ఈశ్వర్ మెడకు గట్టిగా బిగించి, ఊపిరాడకుండా చేసి, మృతుని చంపి, శవాన్ని ఎవరికి అనుమానం రాకుండా మద్యాహ్నం 2.30 గంటల సమయంలో అదే కారులో ముగ్గురు కలిసి మృతుడి శవాన్నిఅనిశెట్టి దుప్పలపల్లి దగ్గర బావి వద్దకు తీసుకోవెళ్ళి వ్యవసాయ బావిలో పడేశారు.

**నేరస్థుల వద్దనుండి**

ఒక కారు, 2 తులాల బంగారు గొలుసు, రెండు మోటార్ సైకిల్ లు ,20 వేల నగదు,5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన శాలిగౌరారం ఎస్సై సి. శ్రీనివాస్ రెడ్డి,తిప్పర్తి యస్.ఐ రాజు, సిబ్బంది ముజీబ్, రాజీవ్, సురేశ్, ఖలీల్ లను డిఎస్పీ అభినందించారు.

## విద్య రంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ



**దుబ్బాక మార్చ్ 24, మనసాక్షి :**

విద్య రంగ సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం అని చేర్యాల డివిజన్ మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి రవికుమార్ మాట్లాడారు 3వ డివిజన్ మహాసభలు చేర్యాల పట్టణం లో ఆముదాల రంజిత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తీరని లోటు చేస్తున్నాయని వారు విద్యారంగా బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధుల కేటాయించాలని కానీ ఇవేమి పట్టకుండా ప్రభుత్యలు విద్యా రంగానికి సరిపోయే నిధులు కేటాయించట్లేదని వారు తెలిపారు ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ హాస్టల్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల కోసం పోరాటాలు నిర్వహిస్తామని చేర్యాల డివిజన్ లో పీజీ కాలేజ్ ఏర్పాటు కోసం పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు అనంతరం నూతన డివిజన్ కమిటీ 13 మందితో ఎన్నుకున్నారు.

## క్రీడాల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుంది: ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి / మార్చి 24 / మనసాక్షి :**



ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వం లో మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ టీం %ూ% తొర్రుర్ సబ్ డివిజన్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు.... మానసిక శారీరకంగా ఉల్లాసంగా క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయాన్ని అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్ళతో కూడుకున్నదని తమ కర్తవ్యం నిర్వహణ లో భాగంగా రేయింబవళ్ళు పని చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి క్రీడలు మన నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటే మానసికంగా దృడంగా మారి రెట్టింపు ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని అన్నారు. తొర్రుర్ మరియు మహబూబాబాద్ సబ్ డివిజన్స్ మధ్య జరిగిన పోటీ లో మహబూబాబాద్ సబ్ డివిజన్ 12 ఓవర్లకు 90 పరుగులు తీయగా, తొర్రుర్ జట్టు 91 పరుగులు తీసి విజయం సాధించింది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమ్మేళనంలో

**రామసముద్రం,మార్చి 24,మనసాక్షి:**



రామసముద్రం మండలం లో పనిచేస్తున్న వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్లు కో కన్వీనర్ లు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,జె సి ఎస్ కన్వీనర్ ప్రకాష్, మరియు మండల నాయకులు మదనపల్లి లో జరిగిన కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిషార్ అహ్మద్ అధ్యక్షతన పార్టీ కార్యాలయము నందు జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బి నరేష్ కుమార్ రెడ్డి,దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,జె సి ఎస్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రకాష్,భాస్కర్,సోషల్ మీడియా కన్వీనర్,కో కన్వీనర్ లు రమణ, అరుణ్ కుమార్,శ్రావణ్ కుమార్ రెడ్డి,ఇమ్రాన్,గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**శేరిలింగంపల్లి (మార్చ్ 24)మన సాక్షి**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మియాపూర్, చందానగర్, రామచంద్రపురం, కొల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు కాలనీలలో సిఐఎస్ఎఫ్,పారా మిలిటరీ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా సీఆర్పీఎఫ్, పోలీసు సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామన్నారు .ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని మాదాపూర్ డీసీపీ వినీత్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ,మియాపూర్ ఏసిపి,ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డి నియామకం

**శేరిలింగంపల్లి (మార్చ్ 24)మన సాక్షి**



శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డిని నియమించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ లు సంజీవరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. .ఈ సందర్భంగా నల్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ తనను శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నియమించినందుకు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,,డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ లకు నల్ల సంజీవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## తిరుపతమ్మ దేవాలయంలో అన్నదానం



**మఠంపల్లి,మార్చి 24,మన సాక్షి:**

మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం త్రివేణి నగర్ లోని శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం నందు పసుపు కుంకుమ మహోత్సవం సందర్భంగా దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతా అంకిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి గోవింద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగసాని ఎల్లారెడ్డి, మాజీ వార్డ్ నెంబరు కృష్ణారెడ్డి, దేవాలయం చైర్మన్ సిలువేరు నాగేశ్వరరావు, సైదులు, తమర వెంకటరెడ్డి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## నేటి నుండి ముక్కంటేశ్వరుని తిరుణాళ్ళు



**రామసముద్రం,మార్చి 24,మన సాక్షి:**

రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో మూడు రోజులుపాటు ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీముక్కంటేశ్వరస్వామీ ఉత్సవాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని వారు అన్నారు, ఉత్సవాలు మూడురోజులు పాటు జరగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు, ప్రతిఇంటిలోను బంధువులసందడి నెలకొని ఉంటది, ప్రతిఇంటి ముందర రంగు రంగుల ముగ్గులు, పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు, గ్రామం లోని ఆలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణ మహా అద్భుతంగా తీర్చిదిద్దారు. కదిరిపున్నమి రోజు నుండి మూడురోజులపాటు జరిగే స్వామివారి తిరునాళ్ల ఉత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ తిరణాలు తిలకించడానికి మండలంలోని భక్తులుకాక తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు, తిరునాలలో ప్రత్యేక ఆకర్షణ గారడిబొమ్మలు,తోలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు, బాజాబజ%శీ% త్రీలు నడుమ స్వామివారి తిరుణాలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు గ్రామ సభ్యులు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సైచంద్రశేఖర్ కు మరియు పోలీస్ సిబ్బందికి గ్రామపెద్దలు,గ్రామస్తులు వినతిపత్రం అందించారు.

## చెక్ పోస్ట్ ల వద్ద నిరంతర నిఘా: డిఎస్పీ

**రామసముద్రం,మార్చి 24,మన సాక్షి:**



మండలంలోని ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన అనప్పల్లె కొత్తూరు కురిజల చెక్ పోస్ట్ లను ఆదివారం డి ఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ సద్గురుడు, ఎస్సై చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బంది, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, చెక్ పోస్ట్ సిబ్బందికి ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించాలని చాలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, సీఐ,ఎస్సై లకు పలు సలహాలు సూచనలు చేశారు, రానున్న ఎన్నికల నేపథ్యంలో అక్రమమద్యం, అక్రమనగదు రవాణా జరగకుండా ఉండేందుకు గాను చర్యలు గూర్చి చర్చించారు, ఈసందర్భంగా మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధిక మొత్తంలో నగదు, మద్యం, మత్తు పదార్తా లు, విలువైన వస్తువులు అక్రమ రవాణాపై పటిష్ట నిఘాఉంటుందని నిబంధనలు ఉల్లంగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్ళకూడదని తప్పనిసరైతే అందుకు సంబంధించిన సరైన ఆధారాలు ఉండాలని లేకుంటే నిబంధనలమేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయాని తెలిపారు,ఈకార్యక్రమంలో డి ఎస్పీ ప్రసాద్ రెడ్డి సీఐ, సద్గురుడు ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి (మార్చ్ 24)మన సాక్షి**



హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, బాబు మోహన్ మల్లేష్, కంది జ్ఞానేశ్వర్ , గోపి మరియు పోలా కోటేశ్వరరావు ఫౌండర్ చైర్మన్ వీరబొమ్మ శ్రీనివాస్ ప్రెసిడెంట్ బాదం సాయిబాబు వైస్ ప్రెసిడెంట్ బాలయ్య వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి వైస్ ప్రెసిడెంట్ మారం వెంకట్ జనరల్ సెక్రెటరీ శంకర్రావు ట్రెజరర్ వీరబొమ్మ శ్రీకాంత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రభాకర్ జాయింట్ సెక్రెటరీ ఉషారాణి వాణి రాణి జై కుమార్ మరియు ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి

**దేవరకొండ,మార్చ్ 24,మనసాక్షి:**



దేవరకొండ లోని మార్కెట్ యార్డ్ దగ్గరలో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న పాథచారుల పైకి కారు దూసుకెల్లడంతో నెమలిపూర్ తండా కు చెందిన వృద్ధురాలు రమావత్ నీరి వయసు 70 అక్కడికక్కడే మరణించింది. మరో మహిళ శారదకు గాయాలయ్యాయి. కారులో ఉన్న5 గురు ఆకతాయి యువకులు హైదరాబాద్ నుండి వైజాగ్ కాలనీ కి వెళ్తున్నట్లుగా ఈ ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు,మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కంగ్టిలో అలరించిన సంస్కృతిక ప్రదర్శన

## సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ విశ్వజన్, కరెస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్,

**కంగ్టి, మార్చి 25, మన సాక్షి :-**



విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని సిఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని స్థానిక లిటిల్ స్టార్ పాఠశాల యాజమానులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ విశ్వజన్,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లిటిల్ స్టార్ పాఠశాల,11వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులతో, పాఠశాల యజమానులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ కాలం టెక్నాలజీ కాలం అయినప్పటికీ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గాను విద్యను అభ్యాసించే విద్యార్థిని విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ల నుంచి, దూరంగా ఉంచడం విద్యను అభ్యసించే విద్యార్థుల యొక్క, తల్లిదండ్రుల మొదటి బాధ్యత అని అన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు విద్యను అభ్యాసించే విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల నిర్దిష్ట సమయానికి వెళుతున్నారా లేదా, అనే విషయంపై దృష్టిని సారించాలని విద్యార్థుల సంరక్షకులకు దిశ నిర్దేశం చేశారు.విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థిలు,చెడు వ్యసనాల బారిన పడకుండా అధ్యాపకులు బోధించిన బోధనలను ఎప్పటికప్పుడు తూచా తప్పకుండా రాసుకోవడం, చదువుకోవడం, అలవాటుగా మార్చుకున్నట్లయితే కనివిని ఎరగని,ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి విద్యను అభ్యసించిన పాఠశాలను,విద్యను బోధించిన అధ్యాపకులను,తమ తల్లిదండ్రులకు,తమ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వారవుతారని అన్నారు.

" అలరించిన సాంస్కృతిక ప్రదర్శన "

శనివారం రాత్రి చేపట్టిన లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. తెలంగాణ ఫేమస్ చిత్రం బలగం సినిమాలోని ఓ పాటపై చేసిన నృత్యాలు, వివిధ పౌరాణిక నాటిక సన్నివేశాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ చంద్రకాంతగౌడ్ , నరేష్ రావు ,సుధీర్ కుమార్ ,అనిల్ ,ప్రశాంత్ ,జగన్ రవీందర్ ,తూకరం ,హేమలత ,స్వాతి ,మౌనిక, విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణోత్సవం

**రామసముద్రం,మార్చ్ 26,మన సాక్షి:**



మండల కేంద్రంలోని దిగుపేటలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న చంద్రశేఖర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కన్నులపండువగా శ్రీ చంద్ర శేఖర స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి కళ్యాణోత్సవమును తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు తండోపతండాలుగా ఉదయం ఆలయ అర్చకులు బాలస్వామి స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి విశేషాలంకరణ చేశారు.స్వామివారి దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.వృషభ యాగం,ధ్వజారోహణం, ఉత్సవము,మధ్యాహ్నం కలిశారాధన,అగ్నిప్రతిష్ట,నిత్య హోమం,నిర్వహించారు.అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవాల్లో నేటి కార్యక్రమాలు 25వ తేదీ సోమవారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం నిత్య హోమ%శీ%,నిత్యోత్సవం,సాయంత్రం ధోపోత్సవం.ఈ కార్యక్రమంలో,అప్పి స్వామి,విజయ్ కుమార్ స్వామి,బాలసుబ్రమణ్యం స్వామి,శశి స్వామి,రవీంద్రనాథ్ స్వామి,రాజేంద్రనాథ్ స్వామి,మంజునాథ్ స్వామి (చిన్ను స్వామి),రాజేష్ స్వామి,శ్రీ కంఠ దీక్షిత్ స్వామి,శైలేష్ దీక్షిత్ స్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరుడు

**రామసముద్రం, మార్చి24,మన సాక్షి:**



రామసముద్రం మండలంలో ని చెంబకూరు శ్రీ గట్టు వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారు గజవాహనం పై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్డివారి వంశీస్తులు అత్యంత ఘనంగా జరిపించడం ఆనవాయితీ.ఈ కార్యక్రమంలో స్వామి వారిని ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు ప్రత్యేకంగా పూలతో అలంకరించి, విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేసి, కోలాటలతో, చెక్క భజనలతో, నయండి డ్యాన్స్ లతో, బాణ సంచాల నడుమ ఘనంగా పురవిధులలో ఊరేగించారు. ఈ దైవ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గ్రామ ప్రజలతో పాటు కర్ణాటక ప్రజలు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి



**సూర్యాపేట,మార్చి 24,మనసాక్షి:**

విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కేంద్రంలోని సిద్దార్ధ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మైలారిశెట్టి సైదారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ మినీ ఫంక్షన్ హాల్ లో ఆ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు ,తృతీయ సంవత్సరపు విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థి దశ అమూల్యమైందని, ఈ దశలోనే భవిష్యత్ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.నేటి పోటీ ప్రపంచంలో పట్టుదలతో చదివితే తప్పకుండా విజయం దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలి..

## పాస్టర్ రెవ. డా. స్పర్జన్ కుమార్

**వేములపల్లి,మార్చి 24,మన సాక్షి:**



ప్రపంచ మానవాళి పాప పరిహారార్థము నిమిత్తము సిలువలో తన ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ. డా. స్పర్జన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులతోపాటు మహిళలు, సంఘ పెద్దలు కలిసి క్రీస్తు బోధనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ స్పర్జన్ కుమార్ మాట్లాడుతూ నాడు ఏసుక్రీస్తు ప్రభువు జెరూసలేం వీధుల గుండా వెళుతుంటే ఖర్జూర, ఈత మట్టలతో ఆయనకు స్వాగతం పలుకుతూ దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారని, ఆనాటి ఆనవాయితికి నిదర్శనంగా ప్రతి ఏటా మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో మట్టలాదివారం పేరుతో ర్యాలీగా గ్రామంలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్, కార్యదర్శి దైద సాల్మన్ రాజ్, కోశాధికారి పుట్టల నతానియల్, కార్యవర్గ సభ్యులు పుట్టల ఇమాన్యుయల్, మాతంగి డానియల్, తీగల జాన్, స్త్రీల అధ్యక్షురాలు పుట్టల వజ్రమ్మ, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్, అసోసియేట్ సుపరిండెంట్ బొంగర్ల సమాధాన రాజ్, స్త్రీల కార్యదర్శి పుట్టల హేమలత, యూత్ డైరెక్టర్ పుట్టలఅబ్రహం, సండే స్కూల్ టీచర్లు ప్రీతి అశోక్, పుట్టల రాధిక, పుట్టల శైలజ, పుట్టల జ్యోతి, పుట్టల కవిత, దైద కవిత, లుధియానా, దైద నిర్మల, వలపట్ల సుధాకర్, పుట్టల పౌల్, పుట్టల శాంతి కుమార్, తర్రి చరణ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు అంగనవాడి కేంద్రంలో పోషణపక్షం



**వేములపల్లి, మార్చి 24, మన సాక్షి:-**

ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ గర్భిణీగా నమోదైన రోజు నుండి బిడ్డకి 24 నెలలు వచ్చేవరకు రోజులను 1000 డేస్ అంటారని 1000 డేస్ లో తీసుకోవాల్సిన పోషక ఆహారం ఆరోగ్యా నియమాలపై అవగాహన కల్పించారు.మనం తీసుకునే రోజువారి ఆహారంలో సరైన పోషకాలు తీసుకోకపోవడంతో పిల్లలు స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు.ప్రతి ఇంట్లో చిరుధాన్యాలత వండిన ఆహారం తప్పకుండా తీసుకోవాలని సజ్జలు కొర్రలు రాగులు, సాములు జొన్నలు అరికెలు ఆకుకూరలు మునగాకు కరివేపాకు పాలకూర తోటకూర తదితర ఆకుకూరలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగడి వాడి టీచర్లు ఆశా వర్కర్లు చిన్నపిల్లల తల్లులు గర్భిణులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు0

# మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి.

**మంగపేట మార్చి 24, మన సాక్షి ప్రతినిధి**



మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లిమా ఏసీబీ కేసును కొందరు రాజకీయ నాయకులు ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదివాసి బిడ్డ సీతక్క కి ఆపాదించటం హాస్యాస్పదమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా అవినీతి కేసు విషయమై నిజా నిజాలు త్వరలోనే తేట తెల్లమవుతాయని కానీ ఈ లోగా కావాలని కొన్ని రాజకీయ పార్టీలు కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలు వేదికగా అడవి బిడ్డ సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేయటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు ఇలాంటి చౌకబారు విమర్శలు సీతక్క స్థాయిని ఎంత మాత్రం తగ్గించవని సాంబశివరెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించనుందని ఈ విషయాన్ని ముందే గ్రహించిన కొందరు కాంగ్రెస్ విజయాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతున్న సీతక్కకి అండగా ఉండాల్సింది పోయి చౌకబారు విమర్శలు చేయటం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా నేరెళ్ల అజయ్

**మిర్యాలగూడ టౌన్, మార్చి 24, మన సాక్షి:-**



బీజేవైఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ సీతారాంపురం కి చెందిన వ్యక్తి నేరెళ్ల అజయ్ నియమకమైయ్యారు . ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాఖీ ఆదివారం నేరెళ్ల అజయ్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని బీజేవైఎం పటిష్టతకు తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ పరిధిలో బిజెపి జెండాని ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా గతంలో విద్యార్థుల కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ పనిచేసే, బిజెపి నల్గొండ పార్లమెంట్ సోషల్ మీడియా కో– కన్వీనర్ గా బాధ్యతలు చేశారు,. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం,వర్షిత్ రెడ్డి, రాఖీ లకు మరియు బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కరెంట్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచెను నిర్మించి ప్రమాదాలను అరికట్టాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ చరణ్.



చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న కరెంటు ట్రాన్స్ఫర్మార్ కారణంగా ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశం మెండుగా ఉందని ఆదివారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వాహనాలతో రద్దీగా వుండే మూడు బాటల కూడలి ఈ ప్రాంతం అని అందువల్ల అప్పుడప్పుడు ఇక్కడ యాక్సిడెంట్లు కూడా జరుగుతూవుంటాయని ఇక్కడే రోడ్డుకు అతి దెగ్గరగా ఈ కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ కూడా ఉన్నదని దీని చుట్టూ విద్యుత్ అధికారులు ప్రజల రక్షణ చర్యల్లో భాగంగా కంచె ను వెయ్యడం మరిచారని ఈ విషయమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా%శీ% అని అన్నారు. విద్యుత్ అధికారులు ఈ ప్రమాదాన్ని ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. కొంతమంది జనం ఇక్కడ పొంచి ఉన్న ప్రమాదం గమనించక ఈ కరెంట్ ట్రాన్స్ఫర్మార్ దిమ్మకు బ్యానర్లు కట్టడం పోస్టర్లు అంటించడం వాల్ రైటింగ్స్ రాయడం వంటివి చేస్తున్నారని అప్పుడప్పుడు పశువులు కూడా ఇక్కడే సేద తీరుతున్నాయని మతి స్థిమితం లేని కొందరు వ్యక్తులు ఇక్కడే నిద్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు ఎవరికైనా ఏదైనా జరిగితే దానికి బాధ్యత విద్యుత్ అధికారులే తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఈ కరెంటు ట్రాన్స్ఫర్ చుట్టూ తక్షణమే కంచను వేయాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ డిమాండ్ చేశారు.

# అక్రమమద్యం స్వాధీనం

**కంగ్టి, మార్చి 24, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పోచాపూర్ గ్రామంలో 58.31 లీటర్ల అక్రమమద్యాన్ని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన రాములు ఇలాంటి అనుమతులు లేకుండా తన దాబాలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం విలువ 56 వేల రూపాయల ఉంటుందని చెప్పారు. నిందితుని కలేర్ పోలీసులకు అప్పగించారు.

# ఆటో డ్రైవర్ పై ముగ్గురు వ్యక్తులు దాడి...

**హత్నూర, మార్చ్ 24, మన సాక్షి:**

హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్ పై ముగ్గురు వ్యక్తులు దాడి చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాలని హత్నూర పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు . వివరాలకు వెళితే ఇలా ఉన్నాయి హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి ఇంటి నిర్మాణ సామాగ్రి మేడ్చల్ జిల్లా, కుతుబుల్లాపూర్ మండలం , గాజుల రామారం గ్రామానికి చెందిన ఎం డి ముస్తాక్ తండ్రి నియాజ్ అహ్మద్ 34 అనే వ్యక్తి టి ఎస్ 04 యూ బి 3546 అశోక్ లేలాండ్ ఆటో లో మేడ్చల్ నుండి లొకేషన్ ద్వారా రెడ్డి ఖానాపూర్ గ్రామానికి ఇంటి సామాగ్రి రాత్రి సమయంలో తీసుకొచ్చాడు . లొకేషన్ లో అగి దామోదర్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడుతున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు, ఎర్ర గొల్ల స్వామి తండ్రి మల్లయ్య, ఎర్రగొల్ల నరేష్ తండ్రి నర్సింలు, ఎర్రగొల్ల మల్లేష్ తండ్రి స్వామి లు ముగ్గురు కలిసి డ్రైవింగ్ సీటు పైనుంచి గుంజీ కర్రలతో , చేతులతో చాతిపై తొడలపై అతికిరాతనంగా ఇష్టమొచ్చినట్టు కొట్టి అక్కడి నుంచి జరగనివ్వకుండా చేసి దాడి చేశారని హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కావున ఈ ముగ్గురి పై చట్టం పరమైన ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరాడు.

# మరకత శివాలయాన్ని దర్శించుకోవడం అదృష్టం

## చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

**శంకర్పల్లి: మార్చి 24: (మన సాక్షి):**



శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల మరకత శివాలయంలో జ్యోతి బీమ్ భరత్ దంపతులు స్వామి వారికి ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతి బీమ్ భరత్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ చైర్మన్ సదానందం గౌడ్ జ్యోతి భీమ్ భరత్ దంపతులకు స్వామివారి శేష వస్త్రాన్ని మెడలో వేసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మునిసిపల్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎప్పుడో తీసుకున్న రుణానికి.. 2 కోట్లు చెల్లించిన బ్యాంక్ సీఈఓ..



ఎవరో గుర్తుతెలియని వారికి.. తనకు ఏ మాత్రం సంబంధం లేని వారికి ఒక బ్యాంక్ సీఈఓ 7 లక్షల షేర్లు గిఫ్ట్‌గా ఇచ్చాడన్న వార్త వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు దీంట్లో ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు ఆయన మొత్తంగా బ్యాంకులో తన వాటాలో నుంచి ఏకంగా రూ. 80 కోట్ల విలువైన షేర్లను స్నేహితులకు, ఆపదలో ఉన్న వారికి సహాయంగా అందించినట్లు తెలిసింది. వి. వైద్యనాథన్.. ఈ పేరు గురించి పెద్దగా పరిచయం లేకపోయుండొచ్చు. కానీ ఇప్పుడు ఈ స్టోరీ వింటే కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు. ఈయనో ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుకు సీఈఓ అండ్ ఎండీగా ఉన్నా.. తన దాతృత్వ సేవల ద్వారానే ఎక్కువ మందికి సుపరిచితం. ఆపదలో ఉన్న ఎవరినైనా ఆదుకునే మనసు ఈయనకు ఉంది. ఇలా ఇప్పటివరకు బ్యాంకులో తన వాటాలో నుంచి షేర్లను గిఫ్ట్‌గా ఇస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు 80 కోట్ల విలువైన షేర్లు.. తన స్నేహితులు సహా ఇంకా ఆపదలో ఉన్న ఎందరికో పంచిపెట్టాడు. ఇప్పుడు మరో 7 లక్షల షేర్లను.. ఐదుగురు వేర్వేరు వ్యక్తులకు విరాళంగా ఇచ్చి మంచి మనసు చాటుకున్నారు. ఆయనే ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు సీఈఓ. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేరు ధర ప్రస్తుతం రూ. 78 లెవెల్స్‌లో ఉండగా.. 7 లక్షల షేర్ల విలువ సుమారు రూ. 5.5 కోట్ల వరకు ఉంటుంది. అంటే ఇంత విలువను దానం చేశారన్నమాట. ఈ ఐదుగురు వ్యక్తుల్లో చాలా మంది తెలియని వారే ఉన్నారు. దీంట్లో రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారి కూడా ఒకరు ఉన్నారు. ఆయనే రిటైర్డ్ వింగ్ కమాండర్ సంపత్ కుమార్. అయితే ఇక్కడే ఆసక్తికర విషయం ఏంటంటే.. సంపత్ కుమార్ గతంలో ఎప్పుడో వైద్యనాథన్‌కు రూ. 1000 రుణంగా ఇచ్చారట. దానిని గుర్తుపెట్టుకున్న వైద్యనాథన్.. ఇప్పుడు స్నేహాన్ని మరవకుండా.. ఆరోజుల్లో చేసిన సాయానికి ఎన్నో రెట్లు విలువైన షేర్లను గిఫ్ట్‌గా ఇచ్చాడు. మొత్తం సంపత్ కుమార్‌కు సీనియర్ సిటిజెన్‌కు మెడికల్ అసిస్టెన్స్ (వైద్య ఖర్చులు) కింద 2.50 లక్షల షేర్లు గిఫ్ట్‌గా ఇచ్చారు. వీటి విలువ రూ. 2 కోట్ల వరకు ఉంటుంది. అంటే రూ. 1000 బదులుకు రూ. 2 కోట్లు తిరిగి చెల్లించారన్నమాట. దీనిపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈరోజుల్లో కూడా ఇలా ఉంటారా అని అనుకుంటున్నారు. సంపత్ కుమార్‌తో పాటు తాజాగా వైద్యనాథన్ సాయం చేసిన వారిలో మనోజ్ సహాయ్ అనే వ్యక్తి బ్యాంకర్‌కు స్నేహితుడే. ఇతనికి 50 వేల షేర్లు ఇచ్చాడు. ఇల్లు కొనుగోలు చేసేందుకు సమీర్ మాత్రే అనే వ్యక్తికి 50 వేల షేర్లు ఇచ్చాడు. ఇంకా సహోద్యోగి మరణంతో అతని బంధువులకు విరాళంగా 75 వేల షేర్లను మయాంక్ మృణాల్ ఘోష్‌కు సాయంగా అందించారు. ఎ.కనోజియా అనే వ్యక్తికి 2.75 లక్షల షేర్లు గిఫ్ట్‌గా ఇచ్చాడు. వీరితో వైద్యనాథన్‌కు ఎలాంటి వ్యక్తిగత సంబంధాలు లేవు.

# ట్యూషన్ సెంటర్లు మూసేసిన బైజూస్..

కరోనా సమయంలో ఒక వెలుగువెలిగి సత్తాచాటిన ఎడ్ టెక్ సంస్థ బైజూస్.. ఇప్పుడు కష్టాల కడలిలో చిక్కుకుంది. రుణ భారం ఎక్కువవడం, నిధుల కొరత ఎదుర్కోవడం.. సొంత బోర్డు సభ్యులు, ఇన్వెస్టర్ల నుంచే వ్యతిరేకత ఎదుర్కోవడం.. మనీలాండరింగ్ ఆరోపణలు.. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేకపోవడం.. ఖర్చులు పెరిగిపోవ డం.. ఇలా ఒక్కటేమిటి చిట్టా చాలా పెద్దగానే ఉంది. ఈ క్రమంలోనే కొద్ది రోజుల కిందట బెంగళూరులోని తన ప్రధాన కార్యాలయం మినహా ఆఫీసులన్నీ క్లోజ్ చేస్తున్నట్లు బైజూస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్యూషన్ సెంటర్లో మినహా మిగతా చోట ఉద్యోగుల్ని వర్క్ ఫ్రమ్ హోం చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ క్రమంలోనే తాజాగా మరో కఠిన నిర్ణయం తీసుకుంది. బైజూస్ బ్రాండ్‌పై ఎడ్ టెక్ సేవలు అందించే.. థింక్ అండ్ లెర్న్ ఇప్పుడు తన 292 ట్యూషన్ సెంటర్లలో మొత్తం 30 మూసేసింది. ఖర్చుల్ని తగ్గించుకునే ప్రణాళికలో భాగంగానే.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది కంపెనీ. తమ కార్యకలాపాలు ప్రారంభ మైన మూడో సంవత్సరంలో.. నడుస్తున్న కేంద్రాల్లో ఇప్పుడు చాలా వాటిని లాభాల్లోకి తీసుకురావాలన్నదే తమ ఉద్దేశం.. లక్ష్యం అని తెలిపింది. '90 శాతం ట్యూషన్ కేంద్రాల్లో కార్యకలాపాలు ప్రస్తుత పద్ధతిలోనే పనిచేస్తాయి. రానున్న సంవత్స రంలో అత్యుత్తమ, అధునాతన టెక్నాలజీని వీటికి అనుసంధానం చేస్తాం.' అని బైజూస్ పేర్కొంది. బైజూస్ ట్యూషన్ కేంద్రాలు.. పూర్తి సామర్థ్యంతో.. ఇంకా అత్యుత్తమ పరీక్ష ఫలితాలతో.. మూడో విజయవంత సంవత్సరంలోకి అడుగుపెట్ట బోతున్నాయని వివరిం చింది. ఇంకా ట్యూషన్ ప్రాంగణాల్ని తమ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలుగా కూడా కంపెనీ ఉపయోగిస్తోంది. ఇప్పటి విద్యార్థుల్లో చాలా మంది వచ్చే ఏడాదికి కూడా తమ సేవలు వినియోగించుకునేందుకు సంసిద్ధం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఒకప్పుడు విద్యారంగంలో వినూత్న అడుగులతో.. ఎడ్‌టెక్ స్టార్టప్ సంస్థ బైజూస్ ధ్రువతారగా ఎదిగింది. తదనంతర కాలంలో తప్పుడు నిర్ణయాలతో.. కొత్త కొత్త బ్రాంచులు తెరిచి అప్పుల్లో చిక్కుకుపోవడంతో.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ దివాలా స్థాయికి దిగజారిపోయింది. రానున్న రోజుల్లో మొత్తం 300కుగానూ.. 200 వరకు క్లోజ్ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. దీంట్లో భాగంగానే తాజాగా 30 కేంద్రాల్ని మూసే సింది. రైట్స్ ఇష్యూ ద్వారా నిధుల్ని సేకరిం చాలని భావించి నప్పటికీ.. ఇన్వెస్టర్లతోనే వివాదాల కారణంగా అది కూడా నిలిచిపోయింది.

# లక్షకు ఇంత లాభమా?



అనే మంచి ఆప్షన్ ఉన్న సంగతి తెలిసిందే. దీనిని కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంటుంది. ఇప్పుడు బంగారం ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేసి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. టెన్యూర్ 8 సంవత్సరాలు. దీనికి వడ్డీ వస్తుంది. బంగారం ధర పెరిగితే రాబడి పెరుగుతుంది. 2016 సిరీస్- గోల్డ్ బాండ్ ధరను తాజాగా ప్రకటించింది ఆర్బీఐ. రిటర్న్స్ ఎలా ఉన్నాయంటే? సావరిన్ గోల్డ్ బాండ్లలో మీరు ఇన్వెస్ట్ చేశారా? దీంట్లో ఇన్వెస్టర్లు బంపర్ రిటర్న్స్ అందుకుంటుంటారు. బంగారంపై ఇన్వెస్ట్ చేశాక.. 8 సంవత్సరాల తర్వాత రిటర్న్స్ అందుకుంటారు. ఇక్కడ వడ్డీ వస్తుంది. బంగారం ధర పెరిగితే దానికి అనుగుణంగా మీకు డబ్బులొస్తాయి. ఇక్కడ ఆన్‌లైన్‌లో బంగారంపై ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తరఫున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ గోల్డ్ బాండ్లను జారీ చేస్తుంది. ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ బంగారం ధరను నిర్ణయిస్తుంటుంది. అయితే ఇప్పుడు 2016లో జారీ చేసిన గోల్డ్ బాండ్ సిరీస్‌ఫైనల్ రిడెంప్షన్ ధరల్ని ప్రకటించింది ఆర్బీఐ. దీనికి సంబంధించి మార్చి 22న నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 28తో అప్పటి గోల్డ్ బాండ్ తేదీ ముగుస్తోంది. గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాదీ సుమారు 4 సార్లు (ప్రతి త్రైమాసికానికి ఒకసారి) జారీ చేస్తుంటుంది. ఇటీవల ఫిబ్రవరి 12-16 తేదీల్లో కూడా ఇష్యూ చేసింది. అయితే ఈ గోల్డ్ బాండ్ల టెన్యూర్ 8 సంవత్సరాలుగా ఉండగా.. 2016లో ఇష్యూ చేసిన బాండ్ల గడువు ఇప్పుడు ముగియగా తుది ధరల్ని ప్రకటించింది. ఒక్కో యూనిట్ సావరిన్ గోల్డ్ బాండ్ ధరను రూ. 6601 గా నిర్ణయించింది. రిడెంప్షన్‌కు ముందు అంటే.. 2024 మార్చి 18-22 మధ్య యావరేజ్ క్లోజింగ్ గోల్డ్ ప్రైస్‌ను బట్టి ధరను ప్రకటించింది. దీనిని ఐబీజేఏ ఖరారు చేసింది. దీంతో దీంట్లో 8 ఏళ్ల కిందట ఇన్వెస్ట్ చేసిన వారు అదిరిపోయే లాభాలు అందుకున్నారు. అప్పట్లో ఇష్యూ ధర గ్రాముకు కేవలం రూ. 2916గానే ఉండటం గమనార్హం.

గోల్డ్ బాండ్లపై ప్రతి ఏటా వడ్డీ కూడా అందుకుంటారు. ఇది ప్రస్తుతం 2.50 శాతంగానే ఉండగా.. 2016లో గోల్డ్ బాండ్లు ఇష్యూ చేసిన సమయంలో వడ్డీ రేటు 2.75 శాతంగా ఉండటం విశేషం. దీంతో అప్పట్లో పెట్టుబడి పెట్టిన వారికి రెట్టింపు కంటే ఎక్కువ రిటర్న్స్ వచ్చాయని చెప్పొచ్చు. ఇప్పుడు ఉదాహరణకు మనం 2016 సమయంలో 35 గ్రాముల గోల్డ్ కొనుగోలు చేశారనుకుందాం. అప్పుడు గ్రాముకు రూ. 2916 లెక్కన మొత్తం మీ పెట్టుబడి రూ. 1,02,060 అవుతుంది. ఇక ఇప్పుడు గ్రాము ధర రూ. 6601 ప్రకారం.. మీ పెట్టుబడి రూ. 2,31,035 గా మారింది. ఇక్కడే రెట్టింపు లాభాలు పొందారు. ఇంకా వార్షికంగా 2.75 శాతం చొప్పున వడ్డీ కూడా పొందారు. దీంతో రూ. 2.50 లక్షల కంటే ఎక్కువే ఆర్జించారని చెప్పొచ్చు.

# 14 వేల శాతం రిటర్న్స్.. ఓపికతో కాసుల పంట!

స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని ఇన్వెస్ట్ చేస్తేనే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే అవకాశం ఉంటుంది. సరైన స్టాక్స్ ఎంచుకోవాలి. కొన్ని స్టాక్స్ ఇన్వెస్టర్ల పంట పండిస్తుంటాయి. కొంతకాలంలోనే ఎన్నో రెట్లు రిటర్న్స్ అందిస్తుంటాయి. అలాంటి ఒక స్టాక్ గురించి చూద్దాం. ఇది రూ. 10 వేల పెట్టుబడిని ఏకంగా రూ. 14 లక్షలు చేసింది. అదీ పదేళ్లలోనే. దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఎన్నో రెట్లు పెంచిన స్టాక్స్ చాలానే ఉంటాయి. వీటిని మల్టీబ్యాగర్ స్టాక్స్ అంటారు. స్టాక్ ధర ఊహించని రీతిలో ఎన్నో రెట్లు పెరిగితే వాటిని మల్టీబ్యాగర్ స్టాక్స్‌గా పరిగణిస్తుంటారు. వీటిని కనిపెట్టడమే కాస్త కష్టమైన పని. అయినప్పటికీ మార్కెట్లను జాగ్రత్తగా గమనిస్తుంటే దీనిని కనిపెట్టడం సులభం అవుతుంది. ఆయా కంపెనీల ఫలితాలు, ప్రకటనలు, పెట్టుబడి వ్యూహాలు, ప్రణాళికలు అన్నీ గమనించి నిపుణుల సలహా తీసుకొని ఆర్థిక క్రమశిక్షణతో పెట్టుబడులు పెడితే దీర్ఘకాలంలో మంచి లాభాలు అందుకునే అవకాశం ఉంటుంది. ఇలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ ఇప్పుడు చూద్దాం. ఇది ఏకంగా 14 వేల శాతం రిటర్న్స్ అందించింది. అదే స్టైలామ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఇది ఇంటీరియర్ అండ్ ఎక్స్‌టీరియర్ డిజైనింగ్ ప్రొడక్ట్స్ తయారు చేస్తుంటుంది. ఈ స్టాక్ గత పదేళ్లుగా ఇన్వెస్టర్లకు లాభాలు అందిస్తూనే ఉంది. పదేళ్ల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 14000 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో పదేళ్ల కిందట ఈ షేరులో రూ. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి చేతికి రూ.1.40 కోట్లు వచ్చాయన్నమాట. అదే రూ. 10 వేల పెట్టుబడిని రూ.14 లక్షలు చేయడం విశేషం. దీర్ఘకాలంలో భారీ లాభాలు ఇచ్చిన ఈ స్టాక్ ఇటీవల మాత్రం తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొంటుండటం గమనించాలి. 2024లో ఇప్పటివరకు 10 శాతం వరకు పడిపోయింది. కిందటి రోజు మార్చి 22న ఈ స్టాక్ 1.61 శాతం పెరిగి రూ. 1539.90 వద్ద స్థిరపడింది. 52 వారాల గరిష్ఠ ధర రూ. 1970.70 కాగా.. కనిష్ఠ ధర రూ. 945గా ఉంది. మార్కెట్ విలువ రూ. 2.61 వేల కోట్లుగా ఉంది. ఇక షేర్ హోల్డింగ్ ప్యాటర్న్ చూసినట్లయితే ఎక్స్ఛేంజీల వద్ద ఉన్న సమాచారం మేరకు ఈ కంపెనీలో మెజార్టీ వాటా ప్రమోటర్లదే. వీరికి 54.61 శాతం వాటా ఉండగా.. పబ్లిక్ షేర్ హోల్డర్ల దగ్గర మిగతా వాటా 45.39 శాతం ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 4 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 3.35 శాతంగా ఉంది. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టైలామ్ రూ. 215 కోట్ల విలువైన సేల్స్ నమోదు చేసింది. అయితే ఇది ఏడాది ప్రాతిపదికన చూస్తే 8 శాతం తక్కువే. ఎక్స్‌పోర్ట్స్ నుంచి సేల్స్ తగ్గాయి. టెక్నికల్ పరంగా చూసినట్లయితే షార్ట్ టర్మ్‌లో ఈ స్టాక్ పెరుగుతుందనే చెబుతున్నాయి బ్రోకరేజీ సంస్థలు. అయితే ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మాత్రం మరవొద్దు.

# బ్రిటన్ యువరాజు భార్య వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్‌కు క్యాన్సర్..



బ్రిటన్ ప్రిన్స్ విలియం భార్య, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్‌కు క్యాన్సర్ సోకింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలోనే తమ ప్రైవసీకి భంగం కలిగించ కుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇక తనకు క్యాన్సర్ సోకిన విషయాన్ని తమ ముగ్గురు పిల్లలకు ఎలా చెప్పారో వివరించారు. ఇప్పటికే బ్రిటన్ కింగ్, ప్రిన్స్ విలియం తండ్రి ఛార్లెస్-3 క్యాన్సర్ బారిన పడి చికిత్స పొందుతున్నారు. ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్డన్ క్యాన్సర్ బారినపడ్డారు. ఈ విషయాన్ని కేట్ మిడిల్టన్ శు క్రవారం స్వయంగా ప్రకటించారు. గత కొన్ని రోజులుగా ఆమె కనిపించకపోవ డంతో రకరకాల ఊహాగానాలు వచ్చాయి. ఆమెకు ఇటీవలె ఒక ఆపరేషన్ జరగగా.. ఆ తర్వాత బయటకు కనిపించలేదు. ఈ నేపథ్యంలోనే కేట్ మిడిల్టన్ కోమాలో ఉన్నారని.. అంతే కాకుండా ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారనే వార్తలు గుప్పుమ న్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆమే స్వయంగా బయటికి వచ్చి విషయాన్ని వెల్లడించారు. దీంతో ఊహాగానాలకు తెరపడింది. 42 ఏళ్ల కేట్ మిడిల్టన్‌కు శస్త్రచికిత్స జరిగిందని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. అయితే ఆ శస్త్రచికిత్స తర్వాతే కేట్‌కు క్యాన్సర్ బయటపడిందని తాజాగా ఆమె తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలో భాగంగా కిమో థెరపీ చేయించుకుంటున్నానని చెప్పారు. క్యాన్సర్ గురించి తెలియగానే తాను షాక్‌కు గురైనట్లు కేట్ వివరించారు. అయితే తమ పిల్లలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంలో తాము చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తనకు క్యాన్సర్ సోకిన విషయాన్ని ముగ్గురు పిల్లలకు చెప్పడానికి చాలా సమయం పట్టిందని వెల్లడించారు.

అప్పటికే శస్త్రచికిత్స చేయించుకున్నానని.. ఆ తర్వాత కోలుకుని కిమో థెరపీ ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని.. మరింత దృఢంగా తయారయ్యేందుకు చికిత్సపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రైవసీని గౌరవించాలని కేట్ మిడిల్టన్ విజ్ఞప్తి చేశారు. కేట్ మిడిల్టన్, విలియంలకు 2011లో పెళ్లి జరగ్గా.. వారికి జార్జ్, చార్లట్, లూయిస్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇక వారికి ప్రతీ విషయాన్ని చాలా జాగ్రత్తగా వివరించినట్లు చెప్పారు. తాను ప్రస్తుతం క్షేమంగా ఉన్నానని.. క్యాన్సర్ మహమ్మారి నుంచి కోలుకుంటున్నట్లు వారికి చెప్పినట్లు వివరించారు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త విలియం చాలా మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. తమపై ప్రజలు చూపించిన ప్రేమ ఎంతో విలువైందని.. క్యాన్సర్ చికిత్స పూర్తయ్యేవరకు తమ ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండాలని కేట్ మిడిల్టన్ కోరారు. ఇప్పటికే బ్రిటన్ కింగ్, విలియం తండ్రి ఛార్లెస్-3 క్యాన్సర్ బారిన పడి చికిత్స తీసుకుం టున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆయన కోడలు కేట్ మిడిల్టన్‌కు కూడా క్యాన్సర్ సోకింది. కేట్ మిడిల్టన్ క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా చేసిన ప్రకటనపై విలియం సోదరుడు హ్యారీ, ఆయన భార్య మేఘన్ మెర్కల్ స్పందించారు. ఎ కేట్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బ్రిటన్ రాజకు టుంబ సభ్యులైన హ్యారీ, మేఘన్.. కొన్నేళ్ల క్రితం రాజరికపు విధుల నుంచి బయటికి వచ్చారు. ఆ తర్వాత అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు.

# అసలు ఎవరీ ఐసిస్-కె ఉగ్రవాదులు..

రష్యాలో ఐసిస్-కె నరమేధం సృష్టించింది. ఓ మ్యూజిక్ కన్సర్ట్‌పై భీకర ఉగ్రదాడికి పాల్పడింది. అయితే ఆఫ్ఘనిస్థాన్, దాని పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా ఉగ్రదాడులకు పాల్పడే ఐసిస్-కె రష్యాలో మారణకాండకు తెగబడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఐసిస్-కె అంటే ఏంటి. అది ఎక్కడ ప్రారంభమైంది. దాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు.

**అసలు ఎవరీ ఐసిస్-కె ఉగ్రవాదులు**

ఐఎస్ఐఎస్-కె. దీని పూర్తి పేరు ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్. ప్రస్తుతం రష్యా రాజధాని మాస్కోలోని ఓ మ్యూజిక్ ఈవెంట్‌పై ఈ ఐసిస్-కె ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో 60 మందికిపైగా మృత్యువాత పడగా.. దాదాపు 145 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇక ఈ దాడి గత దశాబ్ద కాలంలో రష్యా గడ్డపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఒకటిగా అభివర్ణిస్తున్నారు. మ్యూజిక్ కన్సర్ట్ జరుగుతున్న థియేటర్ లోపలికి చొరబడిన ఐసిస్-కె ఉగ్రవాదులు.. ఆటోమేటిక్ ఆయుధాలతో అక్కడ ఉన్న వారిపై విరుచుకుపడ్డారు. కనికరం లేకుండా కాల్పులు జరపడంతో అక్కడికి వచ్చినవారు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన 2004 బెస్లాన్ పాఠశాల ముట్టడిని



గుర్తు చేస్తుందని స్థానికులు చెబుతున్నారు.

**అసలు ఈ ఐసిస్-కె ఎప్పుడు, ఎక్కడ ప్రారంభమైంది?**

ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్-ఐసిస్ కె అనే ఉగ్రసంస్థ 2014లో తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో మొదలైంది. ఇస్లామిక్ స్టేట్-ఐసిస్ మిలిటెంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఇది ఏర్పాటైంది. ప్రస్తుతం ఇరాన్, తుర్క్‌మెనిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలను కలిపి గతంలో పిలిచే ఖొరాసన్ అనే పేరుతో ఈ ఉగ్రవాద సంస్థకు పేరు పెట్టారు. అయితే ఐసిస్-కె చేసే అరాచకాలు, విధ్వంసం కారణంగా అది ఎంత భయంకరమైన ఉగ్రవాద సంస్థనో ప్రపంచానికి తెలిసింది. తాలిబన్, అమెరికా దళాల చేసిన వ్యూహాత్మక ఆపరేషన్లతో 2018 నుంచి ఈ ఐసిస్-కె ప్రభావం తగ్గుతూ వచ్చింది. కానీ ఆఫ్ఘనిస్థాన్ గడ్డపై ఈ సంస్థ ఎప్పుడూ ప్రమాదకరంగానే ఉంటుంది. ఇక 2021లో ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోవ డంతో మళ్లీ ఐసిస్-కె పుంజుకుంది.

**గతంలో ఐసిస్-కె ఏ దాడులు చేసింది?**

ఐసిస్-కె ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ దాని చుట్టుపక్కల అనేక ప్రాంతాల్లో దాడులు చేస్తూ ఉంటుంది. మసీదుల వద్ద భారీ బాంబు పేలుళ్లు, తుపాకులతో విధ్వంసం చేయడం ఐసిస్-కె ప్రాథమిక లక్షణం. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని రష్యన్ రాయబార కార్యాలయంపై చేసిన ఘోర ఉగ్రదాడి.. 2021లో కాబూల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుపై దాడి ఉన్నా చేయడంతో ఐసిస్-కె ఉనికి ప్రపంచానికి తెలిసింది. ఈ దాడుల్లో అమెరికన్ దళాలతో పాటు అనేక మంది ఆఫ్ఘనిస్థాన్ పౌరులు, సైన్యం ప్రాణాలు కోల్పోయింది.

**ప్రస్తుతం రష్యాపై ఎందుకు దాడి చేసింది?**

గత కొంత కాలంగా రష్యా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పట్ల ఐసిస్-కె తీవ్ర ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం మాస్కోలోని మ్యూజిక్ కన్సర్ట్‌పై భీకర ఉగ్రదాడికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఏంటంటే మిడిల్ ఈస్ట్ దేశాలు.. మరీ ముఖ్యంగా సిరియాలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేస్తున్న సైనిక జోక్యమే ప్రస్తుత దాడికి కారణం అనే వాదనలు వినిపిస్తున్నాయి. సిరియా అధ్యక్షుడు బషర్ అస్సాద్ ప్రభుత్వానికి మద్దతుగా పుతిన్ రష్యన్ దళాలను సిరియాకు పంపించారు. ఈ క్రమంలోనే సిరియా గడ్డపై ఐసిస్ సహా ఇతర ఉగ్రవాద గ్రూపులను అణిచివేయడమే లక్ష్యంగా పుతిన్ ఈ చర్యలు తీసుకున్నారు. పెట్టుకున్నాడు. అంతేకాకుండా ముస్లింలను అణచివేసే దేశంగా రష్యాను ఐసిస్-కె చూస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే రష్యాపై ఐసిస్-కె దాడి చేయడానికి మరో కారణం అని నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు.. ఐసిస్-కె టాప్ కమాండర్లలో ఆసియా నుంచి వచ్చిన ఉగ్రవాదులు కూడా ఉన్నారు. వీరు కూడా రష్యాకు వ్యతిరేకంగా పోరాడున్నారు. ఇవన్నీ కలిపి రష్యా గడ్డపై ఇలాంటి ఉగ్రదాడులు చేయడానికి ఐసిస్-కె కు ఆజ్యం పోస్తున్నాయి.

# ఈడీ కస్టడీ నుంచి కేజ్రీవాల్ సందేశం..



ఢిల్లీ లిక్కర్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఈడీ కస్టడీ నుంచి కేజ్రీవాల్ పంపించిన సందేశాన్ని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలకు, ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ కీలక సందేశం ఇచ్చారు. ఇప్పటికే కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత తొలిసారి ట్విటర్ వేదికగా స్పందించిన సునీత.. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తుతం ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈ నేపథ్యంలోనే ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ ఇచ్చిన సందేశాన్ని ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్ ట్విటర్ వేదికగా వెల్లడించారు. ఇక ఆ సందేశంలో బీజేపీ నేతలను సోదరసోదరీ మణులు అంటూ కేజ్రీవాల్ వ్యాఖ్యనించారు. తనను ఈడీ అరెస్ట్ చేసిన విషయంపై బీజేపీ నేతలపై ఎలాంటి కోపం, ద్వేషం చూపించవద్దని ఆప్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఢిల్లీ లిక్కర్ కేసులో తనను ఈడీ అరెస్టు చేయడం తనకు ఎలాంటి ఆశ్చర్యం కలిగించలేదని చెప్పారు. బీజేపీని ద్వేషించకండి అని ఈడీ కస్టడీ నుంచి రాసిన లేఖలో కేజ్రీవాల్ ఆప్ కార్యకర్తలకు సూచించారు. సమాజం కోసం చేసే పనిని కొనసాగించాలని పేర్కొన్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు ఎన్నో శక్తులు ఉన్నాయని.. అలాంటి వాటి పట్ల చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. అలాంటి అరాచక శక్తులను గుర్తించి, ఓడించాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. తనపై ఢిల్లీ సోదరీమణులు, తల్లులు నమ్మకం ఉంచాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన అరెస్ట్‌పై స్పందించిన కేజ్రీవాల్.. తనను ఎల్లకాలం కటకటాల వెనక ఉంచే జైలు లేనే లేదని పేర్కొన్నారు. అతి త్వరలోనే బయటికి వచ్చి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని కేజ్రీవాల్ చెప్పిన మాటలను ట్విటర్‌లో విడుదల చేసిన వీడియోలో సునీతా కేజ్రీవాల్ వెల్లడించారు. మరోవైపు.. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడంపై శుక్రవారం ట్వీట్ చేసిన సునీతా కేజ్రీవాల్.. కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ.. అధికార దురహంకారంతో, నియంతృత్వంతో దేశంలోని ప్రతి ఒక్కరిని అణచివేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారంటూ సునీత మండిపడ్డారు. అరవింద్ కేజ్రీవాల్ ఎక్కడ ఉన్నా ఆయన జీవితం దేశానికే అంకితమని.. ప్రజలకు అన్ని విషయాలు తెలుసని ఆమె శుక్రవారం ట్వీట్ చేశారు. ఇక ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాలే ఢిల్లీ సీఎంగా ఉంటారని ఆప్ నేతలు స్పష్టం చేస్తున్నారు. జైలుకు వెళ్లినా అక్కడి నుంచే ఢిల్లీ పాలనా వ్యవహారాలు చూస్తారని పేర్కొంటున్నారు. అయితే అది అంత సాధ్యం అయ్యే పని కాదని.. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఒక వేళ ఢిల్లీ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేస్తే.. తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనే చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్, ఢిల్లీ మంత్రులు అతిషి మార్లేనా, సౌరభ్ భరద్వాజ్, గోపాల్ రాయ్, రాఘవ్ చద్దా పేర్లు తెరపైకి వస్తున్నాయి.